
ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
శనివారం 7 ఫిబ్రవరి 2026
www.prajaswaramdailly.com
3 PM



# 7వ వార్డు అల్లాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం జోరు



**మనోహరాబాద్ ప్రజాస్వరం**

మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ ఏడో వాడు కౌన్సిలర్ గా బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె నాగరాజు గెలుపు కోసం అల్లాపూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం జోరందుకుంది. ప్రతి ఓటర్ను కలుస్తూ మన్నే నాగరాజు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. నాగరాజుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత మాది అంటూ ప్రజలు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో మనోహర మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్, ముప్పిరెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు సాడు సత్యనారాయణ, టిఆర్ఎస్ నాయకులు పెద్దింటి చిన్న యాదగిరి, కొత్తూరు సాయికుమార్, ఈసురు గోవర్ధన్, మన్నే సత్యనారాయణ, దుర్గం కిషన్, మర్రి స్వామి. కృష్ణారెడ్డి, వడ్ల మచ్చేందర్, అశోక్ వౌడ్. వడ్ల ఆచారి., పి.స్వామి. వెంకటేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం

**మొదటి అంతస్తులోని కంప్యూటర్ ల్యాబ్లో మంటలు**

**ఐదు ఫైరింజన్లతో మంటలు అదుపులోకి తెచ్చేందుకు యత్నం**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ నుంచి దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. మొదటి అంతస్తులోని కంప్యూటర్ ల్యాబ్ లో తొలుత మంటలు చెలరేగి భవనానికి వ్యాపించాయి. దీంతో కార్యాలయంలోని సిబ్బంది బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాసలికి చేరుకున్నారు. ఐదు ఫైరింజన్లతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణంగా తెలుస్తోంది. ఘటనాసలికి నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లీ చేరుకుని పరిసితిని సమీక్షిస్తున్నారు. అబిడ్స్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, జీ+2 భవనం మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ గదిలో అగ్నిప్రమాదం సంభవించిందని తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం, షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని తెలుస్తోంది. అయితే కచ్చితమైన కారణం ఇంకా నిర్ధారించబడలేదు. సంఘటనా సలంలో ఉన్న అగ్నిమాపక సిబ్బంది మధ్యాహ్నానికల్లా పరిస్థితిని అదుపులోకి




తీసుకువచ్చి, మంటలు భవనంలోని ఇతర భాగాలకు వ్యాపించకుండా నిరోధించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


# కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పాతాళానికి...

**మాజీ మంత్రి హరీశ్‌రావు**

**గజ్వేల్,ప్రజాస్వరం**



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక భూముల ధరల పాతాళానికి పడిపోయాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో భూముల ధరలు పెరిగాయని అన్నారు.గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ''ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. కేసీఆర్ తీసుకు వచ్చిన ఎన్నో మంచి పథకాలను బంద్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు యూరియా దొరకని పరిస్థితి నెలకొందని, కాళేశ్వరం ప్రాజెక్టుతోనే మెదక్ జిల్లాకు నీరు అందుతోంది'' అని అన్నారు.



**బీఆర్ఎస్-కాంగ్రెస్ వర్గీయుల ఘర్షణ**

హరీశ్‌రావు ప్రచారానికి రాక ముందే గజ్వేల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరు వర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. పోలీసులు ఇరువరాల కార్యకర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

# రూ.20వేలు పెరిగిన వెండి.. అదేబాటలో బంగారం

**ముంబయి, ప్రజాస్వరం**

దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. క్రితం రోజుతో పోలిస్తే.. కిలో వెండి ధర శనివారం రూ.20వేల మేర ఎగబాకింది. హైదరాబాద్ మార్కెట్ లో శనివారం 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.1,61,150 పలికింది. ముందురోజు ధరతో పోలిస్తే రూ.3,150 పెరిగింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,550గా ఉంది. శుక్రవారం కిలో వెండి రూ.2,60,000 పలకగా.. నేడు రూ.2,80,000కు చేరింది.



# ప్రభుత్వ సలహాదారుడు కేకే కుమారుడికి బెదిరింపులు

హైదరాబాద్, ప్రజాస్వరం

ప్రభుత్వ సలహాదారుడు కేకే కుమారుడికి బెదిరింపులు వచ్చాయి. రూ.3 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బంజారాహిల్స్‌లో స్థల వ్యవహారంలో ఈ బెదిరింపులు వచ్చాయని సమాచారం. కేకే కుమారుడు వెంకట్ రావు .. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.



# వందేభారత్ రైళ్లు పేల్చేస్తాం

**రైల్వే అధికారులకు ఆగంతకుడి లేఖ**

**ఈ రైళ్లలో పోలీసుల తనిఖీలు**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

వందేభారత్ రైళ్లు పేల్చేస్తామని రైల్వే అధికారులకు ఆగంతకుడి లేఖ వచ్చింది. హైదరాబాద్ లో ఉంటున్న నలుగురు జిహాది బృందం పథకం వేశారని లేఖలో తెలిపాడు. వందేభారత్ వెళ్లే రైల్వే లైన్లలో బాంబులు పెట్టి 250 మందిని చంపేందుకు పథకం వేశారంటూ లేఖ పేర్కొన్నాడు. ఈనెల 3న పోస్టులో జీఎంకి లేఖ వచ్చింది. దీంతో అప్రమత్తమై వందేభారత్ రైళ్లలో రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టారు.



# యువ భారత్‌కు బీసీసీఐ భారీ నజరానా

**ముంబయి, ప్రజాస్వరం**

అండర్ -19 వరల్డ్ కప్ 2026 సొంతం చేసుకున్న యువ భారత్ కు బీసీసీఐ రూ.7.50 కోట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. శుక్రవారం ఇంగ్లాండ్ తో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టీమ్ ఇండియా 100 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. 'అండర్ -19 వరల్డ్ కప్ లో యువ భారత్ విజయం సాధించడంపై యావత్ దేశం, బీసీసీఐ గర్వంగా ఉంది. ఫైనల్ లో వారు ఇంగ్లాండ్ జట్టును ఓడించారు. ఒక్క మ్యాచ్ లో కూడా ఓడిపోకుండా వరల్డ్ కప్ ను సొంతం చేసుకున్న విధానం అద్భుతం. బీసీసీఐ భారత జట్టుకు రూ.7.50 కోట్లు నగదు బహుమతి ప్రకటిస్తోంది' అని దేవ్ జిత్ సైకియా ఓ వార్తసంస్థతో అన్నారు.

